సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం 13 మార్చి 2025





# సర్పంచ్ ఎన్నికల జాప్యం - గ్రామాల పాలనకు బ్రేక్!

## - గ్రామాల్లో అభివృద్ధి కుంటుపాటు ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి




సిద్దిపేట్ మేజర్: న్యూస్ పతినిధి.....తెలంగాణలో సర్పంచ్ల పదవీకాలం ముగిసి ఏడాదికి పైగా గడుస్తున్నా, కొత్త ఎన్నికలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. ఫలితంగా గ్రామాల్లో పాలన పూర్తిగా స్థంభించిపోయింది. అభివృద్ధి పనులు నిలిచిపోయి, ప్రజలు నిత్యం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.అధికార శూన్యత - ప్రజలకు ఎదురైన ఇబ్బందులుదసర్పంచ్ల పదవి గడువు ముగిసిన తరువాత గ్రామ పంచాయతీల నిర్వహణ ప్రభుత్వ అధికారుల బాధ్యతగా మారింది. అయితే, వారు అనేక గ్రామాల బాధ్యతలు ఒకే సమయంలో నిర్వహించాల్సి రావడంతో ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడం కష్టతరమైంది.

మిగతా 4లో

## జిల్లా వాసికి రాష్ట్రపతి చేతుల మీదుగా

# 'బంగారు పతకం'



సమయంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లాలో నిజాంపేట మండలం పరిధిలోని నస్కల్ స్వగ్రామం లో ఉన్నత చదువులకు హర్యానా ,హిసార్ గురు జంబేశ్వర్ విశ్వవిద్యాలయం నుండి బీటెక్ ప్రింటింగ్ మరియు ప్యాకేజ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గోషిక వెంకటేష్ తండ్రి రమేష్ లేట్ మార్చి 10 న భారత రాష్ట్రపతి మరియు హర్యానా గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు, ఈ సందర్భంగా గోషిక వెంకటేష్ మాట్లాడుతూ , హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం చేస్తున్నానని తన కృషికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ప్రోత్సహంతో రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం తీసుకోవడం పట్ల కుటుంబ సభ్యులు , స్నేహితులు హర్షం వక్యం చేశారని పేర్కొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
## మహిళ పోలీస్ అధికారులు ,సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిపి. అనురాధ




- సమాజంలో తల్లి పాత్ర కీలకం
- మహిళా సిబ్బందికి అభినందనలు
- శాలువాతో ఘనంగా సన్మానం
- ఉద్యోగ బాధ్యతలతో పాటు
- సంసార బాధ్యతలు మరువరాదు
- మహిళల రక్షణకు ఎల్లవేళలా అండగా ఉంటాం
- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నారు
- ప్రతి మహిళా చదువుకోవాలి



మిగతా 8లో

## బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలి : కలెక్టర్

- సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం
- మహిళలు సమానత్వంతో పాటు ఐక్యత కలిగి ఉండాలి
- వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళల గణనీయాభివృద్ధి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మిగతా 5లో

# మంజీర విద్యాలయంలో యూకేజీ విద్యార్థులకు కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు

రామాయంపేట మేజర్ న్యూస్: రామాయపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో విద్యార్థులు ప్రీ ప్రైమరీ ముగించుకొని ప్రైమరీ స్థాయిలోకి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా గ్రాడ్యువేషన్ డే నిర్వహించడం జరిగిందని కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి తెలిపారు . ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనంలోనే ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం నేటితరం విద్యార్థుల యొక్క అదృష్టంగా భావించడం జరిగింది. వాసవి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో జరుపుకునేటటువంటి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా పాఠశాలలో







నిర్వహించడం జరిగింది. పిల్లలని చూసి గ్రాడ్యుయేషన్ డ్రెస్ లో తల్లిదండ్రులు వచ్చినటువంటి వాళ్ళు ఎంతో ఆనందించారు. అతిధి రాజేశ్వరి (చైల్డ్ సీనియర్




మేనేజర్ అండ్ ట్రేనర్ స్కాలర్ ప్రోగ్రాం )గారు మాట్లాడుతూ తల్లిదండ్రులు చేసే పనులను చూసి విద్యార్థులు నేర్చుకుంటారని, ఉపాధ్యాయులు గాని తల్లిదండ్రులు గాని వారిని చూసి ఆచరిస్తారని అందుకే చెప్పడం కంటే మనం ఆచరించి చూపించడం వారికి ఆదర్శనీయంగా ఉంటుంది, అని చెప్పారు. పిల్లలని చదువుకోమని చెప్పి తల్లిదండ్రులు టీవీ సీరియల్ చూస్తే పిల్లలు టీవీ చూడొద్దంటే ఫోన్ చూడొద్దు అని చెప్పడం తల్లిదండ్రులు అస్తమానం ఫోన్లో చూస్తుంటే, రీల్స్ చేయడం కోసం ఎంకరేజ్ చేస్తుంటే పిల్లలు ఏ విధంగా సరైన మార్గంలో వెళ్తారు చెప్పడం కంటే ఆచరించడం ఉత్తమం. క్లాస్ కి టీచర్లు కూడా రోజు పిల్లల కంటే ముందుగా వచ్చి ఎందుకు ఆలస్యంగా వచ్చారని అడిగితే వారు మారుతారు కానీ టీచర్ రోజు లేటుగా వస్తే అడగడానికి అర్హులు కారు అని చెప్పడం జరిగింది .కేవలం ఐదు సంవత్సరాల వయసులోనే పిల్లలు స్టేజి మీద చక్కగా ఉపన్యసించడం జరిగింది .ఈ వయసు నుంచి స్టేజ్ ఫియర్ అనేది పోవడానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలను ఈ డ్రెస్ లో చూడడం ఈ కార్యక్రమాన్ని చూడడం ఈ చుట్టుపక్కల ఏ పాఠశాలలో జరిగినటువంటిది మంజీర పాఠశాల వాళ్ళు నిర్వహించడం మా పిల్లలు మరియు మా యొక్క అదృష్టంగా భావిస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి, స్వాతి ,మౌనిక ,మీనా ప్రజ్ఞ ,శ్రీశైలం, అనిల్ శ్రీనివాస్ ,అమూల్యాలు పాల్గొన్నారు.

# కారు టైరు పగిలి బోల్తా పడి యువకుడు మృతి

కొండాపూర్ మేజర్ న్యూస్ : కారు ముందు భాగం టైరు పగిలి కారు బోల్తాపడి తలకు బలమైన గాయం తగలడంతో వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై భరత్ కుమార్ రెడ్డి కథనం ప్రకారం మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో హైదరాబాద్ లోని కూకట్పల్లి, ఎల్లమ్మబండ కు చెందిన మహమ్మద్ మేహరోజ్ తండ్రి మహమ్మద్ మహబూబ్, వయస్సు 27 సంవత్సరాలు గల వ్యక్తి అతని స్నేహితులైన మహమ్మద్ సలీం, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ గౌరేమియా మరియు అఖిల్ లతో కలిసి అతని యొక్క ఏపీ 09 సీ క్యు 8118 నెంబర్ వొళక్స వేగేన్ పోలో కారులో వ్యాపారం పనిమీద ఎల్లమ్మబండ నుండి కోహీర్ కు బయలుదేరిన తర్వాత మార్గమధ్యలో అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామ శివారులో నేషనల్ హైవే-65 రహదారిపై ఉన్న అండర్ పాస్ బ్రిడ్జి పైకి రాగానే కారు యొక్క ముందు టైరు పగిలిపోయి డివైడర్ కు ఢీకొట్టగా కారు పల్టీ కొట్టింది. దానితో కారు నడుపుతున్న మహమ్మద్ మేహరోజ్ కు తలకు తీవ్రగాయాలు అయ్యి అక్కడికక్కడే చనిపోయినాడు. కారులో ఉన్న మిగతావారికి కూడా స్వల్ప గాయాలైనాయి. వెంటనే గాయాలైన వారిని సంగారెడ్డి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయించినారు. ఇట్టి విషయంలో మృతుని తమ్ముడైన మహమ్మద్ ఫెరోజ్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కొండాపూర్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# 2 వరోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

## మాదిగలకు నమ్మక ద్రోహం చేస్తున్న సి ఎం రేవంత్ రెడ్డి ఖబర్దార్ తగిన గుణపాఠం తప్పదు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : ఎం ఆర్ పి ఎస్ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో 2వరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రం లో ఉద్యోగ నియామకాల ఫలితాలు, నియామకాలను ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు నిలిపివేయాలని జరుగున నిరసన దీక్షలు ఎం ఆర్ పి ఎస్ జిన్నారం మండల్ ఇంచార్జి మెల్లి నవీన్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈయొక్కకార్యక్రమనికి ముఖ్య అతిదిగా జిల్లా అధ్యక్షులు బుచ్చేంద్ర మాదిగ పాల్గొన్నారు.అనంతరం అయన మాట్లాడుతూ మాదిగ లకు అసంబ్లీ సాక్షి గా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతూ గ్రూప్ 1, గ్రూప్ 2, ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు నమ్మకద్రోహం చేయడమే, మాటకు కట్టుబడని సీఎం మాదిగలతో పెట్టుకోవద్దు, తగిన గుణపాఠం తప్పదు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతను పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ ఫలితాలు విడుదల చేసి నియమకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మరో యుద్ధానికి సిద్ధమవుతామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సడక్ల కృష్ణ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు గంధ గళ్ళ వీరయ్య మాదిగ ఎం ఎస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు ముత్తరగల్ల రాజు




మాదిగ ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి,, దేవరంపల్లి అశోక్ మాదిగ ఎం జె ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, కొంగేరి కృష్ణ మాదిగ పటాన్చెరు నియోజకవర్గం, గంగేరి శ్రీనివాస్ మాదిగ సీనియర్ నాయకులు, కందుకూరు యేసయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అమీన్పూర్ మండలం, బక్కల్లో మల్లేశం మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల ముందస్తు అరెస్టులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం వీఆర్ఏ వారసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏ వారసుల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ గాంధీభవన్ కి వెళ్తున్న తరుణంలో పోలీసులు గృహనిర్బంధం చేసి అరెస్ట్ చేయడం దారుణం అని ఈ అక్రమ అరెస్టులకు నిరసన తెలిపారు. మా సమస్య పరిష్కరించేంతవరకు పోరాడుతామన్నారు .ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నవీన్,తాడెం తిరుపతి, భాస్కర్,అనిల్, అజీజ్ మియా, ఉన్నారు.

# ఘనంగా మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పెళ్లిరోజు వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.వివాహ శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు చంద్రారెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో... మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, నాయకులు శ్రీధర్ రెడ్డి, రాములు, రమణయ్య, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కనుల పండుగగా శ్రీపెద్దిరాజు పెద్దమ్మతల్లి కళ్యాణం





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: కుకునూరు పల్లి మండల కేంద్రంలోని శ్రీపెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం భాగంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.సందర్భంగా పలు పార్టీల నాయకులు పెద్దమ్మ తల్లిని దర్శించున్నారు.ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్,మరియు తొగుట సిఐ లతీఫ్,ఎస్ఐ శ్రీనివాస్,పెద్దమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమానికి హాజరైన ముఖ్యులకు, ముదిరాజ్ సంఘం నాయకులు వారిని ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.వారి వెంట వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నాణ్యతలేని సిసి రోడ్లు పట్టించుకోని అధికారులు

**- రోడ్డుకు ఇరువైపులా మట్టి వేయకుండానే పనులు పూర్తి - సుక వాడకపోవడం వల్లే రోడ్డుకు పగుళ్లు**



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండలంలోని చాలా గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా గ్రామాలలో సిసి రోడ్లు వేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఇసుక డస్ట్ సమపాళ్లలో కలిపి సిమెంటు కంకర అధికారుల పర్యవేక్షణలో పనులు నిర్వహించాలి కానీ ఎక్కడ కూడా నిబంధన ప్రకారం సిసి రోడ్లు వేయడం లేదు. మొత్తం డస్ట్ తోటే వేయడం వల్ల క్యూరింగ్ కూడా సరిగ్గా చేయకపోవడంతో సిసి రోడ్లు వేసిన వారం పది రోజుల్లోనే పగుళ్లు ఏర్పడి రోడ్లు పాడైపోతున్నాయి. సిసి రోడ్డు ఏర్పాటు చేసిన తర్వాత రోడ్డుకిరువైపులా మొరంవేయకుండానే వదిలేస్తున్నారు. పంచాయతీరాజ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడ వల్ల కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారంగా నాణ్యత లేని సిసి రోడ్లు వేస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఏ ఈ నుండి ఎస్ ఈ వరకు అధికారుల పర్యవేక్షణలోని రోడ్ల నిర్మాణాలు జరగాలి కాంట్రాక్టర్ రోడ్డు వేశారా అధికారులు ఎం బి చేశారా అనే విధంగానే పనులు జరిగిపోతున్నాయి. ఉన్నత అధికారులు సిసి రోడ్లను పర్యవేక్షించి నాణ్యత లేకుండా పనులు చేస్తున్న వారిపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రావూస్ పాఠశాలను సీజ్ చేయాలి..!

## : విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన వివిధ విద్యార్థి సంఘాలు




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న రావూస్ పాఠశాల బస్సులను సీజ్ చేయాలనీ,పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ పీ.డీ.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ, డి.ఎస్.యు, డీబీఎఫ్ సంఘాల నాయకులు సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారికి , ఎంఈవో లకు బుధవారం రోజున ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ డ్రైవర్ నిర్లక్ష్యం మరియు పరిమితికి నుంచి విద్యార్థులను తరలిస్తుండగా ఇటీవలే చిన్నకోడూరు వద్ద రావు ప్రైవేటు పాఠశాల బస్సు బోల్తా పడిందని,ఈ ఘటనలో ఐదు మంది విద్యార్థులు గాయాలపాలయ్యారని అన్నారు. ఆర్టిఓ, విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే తరచు ఇలాంటి ఘటనలు జరుగుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఘటనలో ఒక పాఠశాల బస్సులో మరొక పాఠశాలకు చెందిన విద్యార్థులను ఎక్కించుకుని తరలించారు.ఈ విధంగా చేయడం ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధమన్నారు.బురుజు వద్ద కమర్షియల్ బిల్డింగ్ లో రావూస్ పాఠశాల నిర్వహిస్తున్నారని గతంలో ఎన్నోసార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన కనీస చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు బురుజు వద్ద నిర్వహిస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని ఎంఈవో ప్రభాకర్ రెడ్డిని కోరారు.ఇట్టి విషయం పై ఆర్టీవో అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్,ఎస్.ఎఫ్. ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల అభిషేక్ భాను,అముదాల రంజిత్ రెడ్డి, ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కాసర్ల యాదగిరి, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక పరికరాలు పంపిణీ

## పిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరు పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఈఓ బి సత్తయ్య కు ఆరు,అగ్నిమాపక పరికరాలు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదాల నివారణ కొరకు ఈ పరికరాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. పిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ తన సొంత నిధులతో పరికరాలు ఇవ్వడం పట్ల పాఠశాల మీద ఉన్న ప్రేమ మరువలేనని కొనియాడారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కో ఆప్షన్ అజముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన

## టిఆర్ఎస్ నాయకులు



రామాయంపేట మేజర్ న్యూస్ : ఇటీవల అనారోగ్యంతో మరణించిన రామయంపేట మండల లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మంగలి భూమయ్య కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ నాయకులకు ఆర్థిక సాయం అందజేశారు. భూమయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి కాంటా రెడ్డి తిరుపతిరెడ్డి రూ.5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ మైస గౌడు, బాలయ్య, మల్లేశం,విజయభాస్కర్ రెడ్డి, కాట్రాల బిక్షపతి, రాజేందర్ గుప్త, మాజీ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్, బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెర్ల గోపులారంలో స్వయం పరిపాలన దినోత్సవం



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎం పీ పీ ఎస్ చర్ల గోపులారం ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులతో డిఇఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల ఒకరోజు టీచర్లుగా విద్యార్థులకు పాఠాలు చెప్పి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ జయలక్ష్మి. అంగన్వాడీ టీచర్ అనసూయ. ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్. శశిధర్. నిఖిల్ రాము వినయ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అడ్మిషన్లకై ప్రచారం



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేట ప్రిన్సిపల్ జీవన్ కుమార్ నేతృత్వంలో 2025-26 విద్యా సంవత్సరంనకు గాను నూతన ప్రవేశాలపై ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద బుధవారం రోజున విద్యార్థులను కలిసి తమ కళాశాలలో ప్రవేశం పొందాలని తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.కళాశాలలో ఎన్ సి సి ,ఎన్ ఎస్ ఎస్, ఈ లైబ్రరీ, ఐ సి టి క్లాస్ రూమ్ లు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రోత్సాహం వంటి వివిధ వసతులు ఉన్నట్లు తెలిపారు.ఉత్తీర్ణత పురోగతి గురించి వివరించారు.

# నస్కల్ విద్యార్థుల విహార యాత్ర



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు బుధవారం విహారయాత్రకు వెళ్ళమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సాగరిక అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విహారయాత్రలో దోమకొండ కోట అక్కడ గల వివిధ పుణ్య క్షేత్రాలకు పాఠశాల విద్యార్థులకు చూపించామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమ,ఎల్లం,మన్మధ,రాజశేఖర్,జకీయా,రాజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# జోగిపేటలో పేకాట స్థావరాలపై రైడ్ ఐదుగురు అరెస్టు

ఆందోల్ మేజర్ న్యూస్: పట్టణంలో పేకాట స్థావరాలపై జోగిపేట పోలీసులు బుధవారం రైట్ చేశారు. జోగిపేట పట్టణంలోని బజాజ్ షోరూం ఎదురుగా ఉన్న దుకాణంలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న జోగిపేట ఎస్ఐ పాండు తన సిబ్బందితో కలిసి రైడ్ నిర్వహించారు. దీంతో అక్కడున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 42 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# ఎల్ ఆర్ ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

## : జిల్లా కలెక్టర్ మను చౌదరి

- సాంకేతిక సమస్యలు ఎదురైతే పరిష్కరించుకోవాలి
- లే అవుట్ లు పరిశీలించుకోవాలి
- అనుమానాలు నివృత్తి చేసుకోవాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో ఎల్ అర్ ఎస్ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 25% రాయితీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరీ జిల్లా ప్రజలకు తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, తహశీల్దార్, ఎంపీఓ, ఎంపీడీఓ, మరియు లే ఔట్ యజమానులతో అందరితో నిర్వహించిన ఎల్ అర్ ఎస్ -2020 పైన




అవగాహన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %%. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎల్ అర్ ఎస్ రుసుముపై 25% తగ్గింపు రాయితీ ప్రకటించటం జరిగిందని అన్నారు. తగ్గింపు రాయితీ ఈ నెల 01 నుండి 31 మార్చి వరకు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 2020 సంవత్సరములో ఎల్ ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు ఈ నెల 31 లోగా 25% రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. సాంకేతికత సమస్యలు ఎదురైతే పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రోహిబిషన్ ల్యాండ్, గవర్నమెంట్, ఎండోమెంట్, ఇరిగేషన్ ల్యాండ్ లలో లే అవుట్ ఉన్నవి చెక్ చేసుకోవాలని అధికారులకి తెలిపారు. ముందుగా లే అవుట్ యజమానులకు ఎల్ అర్ ఎస్ ప్రక్రియ లో ఎలాంటి డౌట్స్ ఉన్న నివృత్తిచేసుకోవాలని సూచించారు. విక్రహించిన ప్లాట్ యజమానులకు ఎల్ అర్ ఎస్ తప్పనిసరి గా చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలొ డీపీఓ దేవకీదేవి, డిటిసిపీఓ వందనం తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల జాప్యం - గ్రామాల పాలనకు బ్రేక్!

***( మొదటి పేజి తరువాయి)*** పంచాయతీల ద్వారా లభించే మౌలిక సదు-పాయాలు అందకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధికి బ్రేక్...

సర్పంచ్ లేకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దగండిపడింది. తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, వీధి లైట్లు, పారిశుధ్యం వంటి అనేక పనులు నిలిచిపోయాయి. నిధుల మంజూరు ఆలస్యమవుతుండటంతో అనేక ప్రాజెక్టులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.

ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి...

ఎప్పటికైనా సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని ఆశపడి కూర్చున్న ప్రజలు ఇప్పుడు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది. అయితే, అక్కడ కూడా సరైన స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారు.

ప్రతిపక్షాల విమర్శలు రాజకీయ లబ్ధి కోసం జాప్యమా?

సర్పంచ్ ఎన్నికల విషయంలో ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేస్తోందని ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. హైకోర్టు ఇప్పటికే మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అధికార పార్టీకి అనుకూల పరిస్థితులు వచ్చేవరకు ఎన్నికలను వాయిదా వేయాలని చూస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం...

గ్రామాల అభివృద్ధిని నిరవధికంగా వాయిదా వేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు పెనుముప్పుగా మారే ప్రమాదం ఉంది. ప్రభుత్వం త్వరలోనే సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించకపోతే, ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి భవిష్యత్తులో పెద్ద వ్యతిరేకతగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ : హాజరైన జిల్లా విద్యాధికారి

సిద్దిపేట:మేజర్ న్యూస్: సమగ్ర శిక్షా సిద్దిపేట జిల్లా శాఖ,భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఏఎల్ఐఎమ్కో ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక టిటిసి భవన్ లో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా గత సంవత్సరం ఆగస్ట్ లో నిర్వహించిన దివ్యాంగుల గుర్తింపు శిబిరంలో గుర్తించబడిన 57 మంది దివ్యాంగులకు ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంగవైకల్యంతో బాధపడేవారు దివ్యాంగులు కాదని తమ మనసులో తప్పుడు ఆలోచనలతో ఉన్నవారు మాత్రమే నిజమైన దివ్యాంగులని కావున అంగవైకల్యం ఉన్నవారు ఎవరూ కూడా నిరుత్సాహ పడకుండా మానసిక స్థైర్యంతో ఉండాలని ఇచ్చిన ఉపకరణాలు తప్పని సరిగా ఉపయోగించాలని సూచిస్తూ అందరూ మానసికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో ఇంక్లూజివ్



ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ రంగనాథ్,ప్లానింగ్ కోఆర్డినేటర్ రామస్వామి,డాక్టర్స్ రంజిత్ రెడ్డి,26 మండలాల ఐ ఈ ఆర్ పిలు,దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గ్రూప్ 2 రాష్టస్థాయిలో మూడవ ర్యాంకు

## ఉపాధ్యాయులు బిరాధర్ మనోహర్ రావు

కొల్చారం మేజర్ న్యూస్: మారుమూల గ్రామంలో జన్మించి ప్రభుత్వ బడిలో విద్యాభ్యాసం చేసినాస్తి విద్యా: సమంచక్షు:విద్యను మించిన కన్నులు లేవు అన్న చందంగా రాసిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగంలో మొదటి లేదా రెండవ ర్యాంకు సాధిస్తూఎన్నో ఉద్యోగాలను వదులుకొని ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థులలో స్ఫూర్తిని నింపిగ్రూప్ 2 లో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు,మల్టీ జోనల్ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించిన మరియు జూనియర్ లెక్చరర్ గా బుధవారం నాడు ముఖ్యమంత్రిచే అపాయింట్మెంట్ లెటర్ అందుకుంటున్న అపర మేధావి అక్షర దివిటీగా తన విజ్ఞాన కిరణాలను విద్యార్థులకి పంచిన ఆచార్య సూర్యుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంసాన్ పల్లి సోషల్ ఉపాధ్యాయులు బిరాధర్ మనోహర్ రావుకుపాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## ఏంఎన్ఆర్ఈజిఎస్ పనులు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్....మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులను ఈ నెల చివరకల్లా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో పంచాయతీ రాజ్ శాఖ చేపడుతున్న పనులపైన పంచాయతీ రాజ్, డిఆర్డిఓ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....

జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖలో ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ మరియు పాఠశాల లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సిసి రోడ్ పనులు గుర్తించివి త్వరగా ప్రారంభించి వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఇది వరకు పూర్తనా పనులకు ఎఫ్ టి ఓ జెనరేట్ చేసి ఆన్లైన్ అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే డిఆర్డిఓ అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. అంగన్వాడీ మరియు పాఠశాల లో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలి. పనుల్లో వెనుకబడిన మండలంలో వేగవంతం చేయాలని పంచాయతీలకు డిఈ లకు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ప్రాధాన్యత ప్రకారం అన్ని పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటకు సాగునీటి విషయమై రైతుల్లో అవగాహన

### జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన



కౌడిపల్లి మేజర్ న్యూస్: వరి పంటకు సాగునీటి విషయమై రైతుల్లో అవగాహన పెంపొందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.కౌడిపల్లి మండలం మమ్మద్ నగర్ గ్రామ పరిసరాలు వ్యవసాయ నీటి వనరులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బుధవారం నాడు జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కౌడిపల్లి మండలంలో పర్యటించి మమ్మద్ నగర్ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇరిగేషన్ ఆయకట్టు ద్వారా యాసంగి వరి పంటల పండిస్తున్న వ్యవసాయ క్షేత్రాలను కలెక్టర్ పరిశీలించి బోరుబావుల కింద సాగవుతున్న వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది.వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, ఎన్ని తడులు నీరు అవసరం అవుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర అన్న అంశాలను క్షేత్రస్థాయిలో. ప్రస్తుత వరి పంట సాగునీరు అందే పరిస్థితి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు పై మండలాలలో ఎన్ని ఎకరాల వరి పంట సాగు చేశారు, విస్తీర్ణం వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కాగా, కనీసం వచ్చే యాసంగి సీజన్లో నైనా సాగునీరు వనరుల లభ్యతను బట్టి తగిన పంటలు వేసుకునేలా చైతన్యపరచాలని సూచించారు. ముఖ్యంగా బోరుబావులపైనే ఆధారపడి పంటలు పండిస్తున్న రైతులకు భూగర్భ జలాల పరిస్థితి గురించి వివరిస్తూ, రబీలో పూర్తి విస్తీర్ణంలో వరి పంట వేయకుండా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునేలా చూడాలని, క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తాసిల్దార్ ఆంజనేయులు ఆర్ఎస్ శ్రీహరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్. మను చౌదరి, పోలీస్ కమీషనర్.అనురాధ

### ● కల్తీ లేని పెట్రోల్, డీజిల్ ఉంటుంది ● క్వాలిటీ క్వాంటిటీకి పెద్దపీట

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్ధిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారు పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా హనుమాన్ టెంపుల్ పక్కన నూతనంగా నిర్మించిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును బుధవారం రోజున జిల్లా కలెక్టర్ మను చౌదరి,పోలీస్ కమీషనర్ అనురాధ తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్వాలిటీ క్వాంటిటీకి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.ఎలాంటి కల్తీ లేకుండా పోలీస్ పెట్రోల్ పంపు లో స్వచ్ఛమైన పెట్రోల్, డీజిల్ లభిస్తుందన్నారు. సిద్దిపేట పట్టణ ప్రజలు ప్రము-







ఖులు వ్యాపారస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు ప్రజలు పెట్రోల్/ డీజిల్ పోసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ పెట్రోల్ పంపు ద్వారా వచ్చే ఆదాయం పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది యొక్క వెల్ఫేర్ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ కన్వెన్షన్ ద్వారా వచ్చే ఆదాయం కూడా పోలీసు వెల్ఫేర్ సొసైటీకి వినియోగించడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ కన్వెన్షన్ సెంటర్ పోలీస్ కుటుంబ సభ్యులకు మెంటెనెన్స్ ఖర్చులతో మరియు ఇతరులకు అందుబాటులో ఉ ండే విధంగా ధరలు నిర్ణయించడం జరిగిందని పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతంగా ఆహ్లాదకరంగా సువి శాలమైన పార్కింగ్ తో చాలా బాగుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, రాజేష్ ఐఓసీ సీనియర్ మేనేజర్ కోసూరి శ్రీనివాస్, అమిత్ కుమార్ మేనేజర్ సిద్దిపేట్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్లు/ సిఐలు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీసీ నితిన్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలి: కలెక్టర్

### ● సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం ● మహిళలు సమానత్వంతో పాటు ఐక్యత కలిగి ఉండాలి ● వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళల గణనీయాభివృద్ధి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలని ఇందుకుగాను సంబంధిత శాఖల సమన్వయం చాలా అవసరమని మహిళా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హితవు పలికారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మె-యిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డి డబ్ల్యూ హైమావతి, అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ, గిరిజన సంక్షేమ అధికారిని, నీలిమ , మెప్మా పీడీ ఇందిరా, సిడబ్ల్యుసి చైర్మన్ ఉప్పలయ్య, లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలని మన దేశ ప్రధానిగా పనిచేసిన ఇందిరా గాంధీ ఒక మహిళనని మహిళలందరూ ఉన్నత పదవులు అధిరోహిస్తూ రాణిస్తున్నారన్నారు మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో మహిళా సాధికారత దిశగా ముందుకు పోతుందని తెలిపారు. 80 శాతం వరకు మహిళలే జిల్లా అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో వారి కృషి ఎంతో ఉందన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.వరకట్న, గృహహింస కేసులు అరికట్టడానికి నడుం బిగించాలన్నారు.మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు వెళ్ళాలన్నారు. బాలికలు అంటే చిన్నచూపు చూడటం మానేయాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడదన్నారు. వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళ పాత్ర గణనీయమని, మహిళలు ఆర్థికాభివృద్ధి కలిగి ఉండాలని, ప్రతి ఆడపిల్లను తమ తల్లితండ్రులు ఖచ్చితంగా చదివించాలని, వారికి అండగా నిలవాలని, అదే విధంగా మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత, ఉద్యోగరీత్యా జీవితంలో సమతుల్యత పాటించాలని తెలిపారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అనేక అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. రాచరిక వ్యవస్థ లో



కూడా మహిళలకు సముచిత స్థానం ఉండేదని, సమాన పనిగంటలు సమాన వేతనం గురించి గతంలో సంఘటిత పోరాటమే ఈనాటి స్ఫూర్తిదాయకమని తెలిపారు మహిళా సాధికారత దిశగా ముందుకు పోవాలన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. ఐడీఓసీని నిత్యం పరిశుభ్రంగా ఉ ంచుతున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు.అదే విధంగా వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులను, ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు.ఇందిరాగాంధీ స్టేడియంలో లో ప్రత్యేకంగా క్రీడలు నిర్వర్తించడం జరిగింది.ఆ క్రీడలలో గెలిచిన వారికి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు స్వరూప హేమ భార్గవి వెంకటరమణ పద్మలత జిల్లాలోని ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

### - చేర్యాల గ్రామంలో ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించిన కలెక్టర్





కంది మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి కంది మండలం చేర్యాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.కంది మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 65 ఇండ్లు మంజూరు చేయగా, 12 ఇండ్లు బెస్మెంట్ స్థాయిలో ఉండగా, మూడు ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. నిర్మాణ పనుల నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, అన్ని నియమ నిబంధనలు పాటించాలని అధికారులకు సూచించారు.

**అర్హులైన నిరుపేదలకు పక్కా గృహాలు** ఇల్లు పూర్తిగా లేని అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించి అందజేస్తుందని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులు వీటి ప్రయోజనాన్ని సమ-ర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు.

**మోడల్ హౌస్ పరిశీలన** కంది మండల కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌస్ను కలెక్టర్ పరిశీలించారు. మోడల్ హౌస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి కావాలని, మిగతా ఇండ్ల నిర్మాణాన్ని కూడా వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గ్రామంలో నిర్మాణమవుతున్న పైలెట్ ప్రాజెక్టులో నీటి పారుదల, మురుగునీటి నిర్వహణ, మంచినీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ చలపతిరావు, ఏఈ మాధవరెడ్డి, తహసిల్దార్ విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులపై ఈనెల 31 వరకు ఆఫర్ : మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఫీజు చెల్లింపులో ఈనెల 31 వరకు ఆబర్ ప్రకటించినట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పేర్కొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ఫీజు ఫీజు చెల్లించినట్లయితే 25% రాయితీ అవకాశం కల్పించినట్లు మరియు 14% రుసుముతో ఫీజు చెల్లించవలసి ఉ ంటుందని ఆయన అన్నారు, ఈ నెల 31 వరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెల్లించి తూప్రాన్ మున్సిపాలిటీకి అభివృద్ధి పనుల్లో నడిపించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇంటి మొండి బకాయిలు, నల్ల బిల్లులు, ఎల్ఆర్ఎస్ ఫీజులు మార్చి 31 వరకు చెల్లించుకోవాలని అన్ని చెల్లించినప్పుడే తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుకు పోతుందని తెలిపారు, అలాగే బుధవారం తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ చెల్లించిన వారికి మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తో పాటు, మేనేజర్ రఘువర్ధన్, కలిసి ఎల్ఆర్ఎస్ చెల్లించిన వారికి ప్రొజడింగ్స్ అందజేశారు.

సూర్య
www.suryaa.com

గురువారం
13 మార్చి 2025

## శ్రీ. జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి మందిరం నూతన కార్యవర్గంలో, తెలంగాణ ప్రాంతం రాయికోడ్ మండలం కర్చల్ దాడువై పవన్ కుమార్ అవకాశం కలిపిస్తున్న పాలకవర్గం



రాయికోడ్ మేజర్ న్యూస్ : రట్కాల్ గ్రామం. కల్బుర్గి జిల్లా. కర్ణాటక స్టేట్. శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి జయంతి ఉత్సహాలకు తెలంగాణ ప్రాంతం రాయికోడ్ మండలం. కర్చల్ గ్రామం. దాడువై పవన్ కుమార్ గారు హాజరు కావడంతో, శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర మందిరం నూతన పాలకవర్గంలో చోటు కలిపిస్తామని జయంతి ఉత్సహాలకు ముఖ్య అతితిగా హాజరైన చంద్రగుండు శివచర్య మారాజు గారు స్టేజ్ మీద తెలంగాణ ప్రాంతంకు చోటు కలిపిస్తున్నాము. ఈసారి అని ప్రకటన చేసారు. ఇప్పటి వరకు మందిరం పాలకవర్గంలో దూరప్రాంతల వారికీ ఎవరికి కూడా ఇప్పటి వరకు అవకాశం కలిపించలేదు. మొదటిసారి అవకాశం కలిపిస్తున్నాము అని అన్నారు. యువకులు ముందు వరుసలో ఉంటే భక్తులకు సేవలు ఇంకా మందిరంకి ఏమి ఏమి డెవలప్మెంట్ చేయాలని సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. స్టేజ్ పైన పవన్ కుమార్ మాట్లాడుతు నూతన పాలకవర్గం సభ్యులలో నినే చిన్నవాడిని అయినా కూడా నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పచెప్పుతున్నందుకు. శ్రీ చంద్రగుండు శివచర్య మారాజు గారికి కృతజ్ఞతలు తెలియజేసారు. మీఇంటి ఇష్టదైవం అయినా శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి సేవలలో ముందు వరుసలో ఉండి సేవలు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుకుంటున్నాము అని చంద్రగుండు శివచర్య మారాజు గారు తెలియజేశారు. అనంతరం పవన్ కుమార్ గారు శ్రీ చంద్రగుండు శివచర్య మారాజు గారికి స్టేజ్ మీద భక్తులందరి సమక్షంలో శాలువ పులుదండంతో సన్మానం చేసారు.

## ప్రభుత్వ వైద్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి - పేదలకు సైతం

### - కార్పొరేట్ వైద్యం - సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ : డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైద్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి సారిస్తుండగా, పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపుతో పేదల నుండి సంతోషం వ్యక్తం అవుతుండగా, సీఎం రిలీఫ్ ఫండ్ పరిహారంతో పేదలు కార్పొరేట్ వైద్యం పొందేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు రోగులకు మౌలిక వసతుల కల్పనపై మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టి సారించి చక్కటి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా వైద్యులు, వైద్య సిబ్బందిలో మార్పు తెచ్చే విధంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతూ ప్రక్షాళన చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సుఖేందర్ రెడ్డి,



మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నేతలు గుంటూకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, అస్గర్, జగ్గయ్యగారి శేఖర్, వూడెం శ్రీనివాస్ రెడ్డి, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమో రామచంద్ర అంటూ విల విల లాడుతున్న రైతు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బతుకులు మారడం లేదంటూ రైతు అవేదన వర్ణనాతీతం. వివరాలలోకి వెళితే జిల్లా పరిధిలోని మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన సాన తిరుపతి బుధవారం రోజున మేజర్ న్యూస్ ప్రతినిధి తో మాట్లాడుతూ ఏ పార్టీ గొప్పలు ఆ పార్టీ చెప్పుతూ రైతులను మోసం చేస్తున్నాయంటూ బోరున విలపించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు న్యాయం జరుగలేదంటూ గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏమైంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కలంగా నీరు ఉన్నా కరంట్ సరిగా లేక సాగు చేసిన వరి పొలం నేరియలు బారడం తో ఆయన గుండెలు బాదుకుంటూ రోదిస్తూ బాదను వ్యక్తం చేశారు .కరంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో వ్యవసాయానికి ఎన్ని గంటల కరంటు సరఫరా చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందంటూ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు



తెరచి కరంటు సరఫరా విది విదానాలు రూపకల్పన చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాల్లో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని మహిళలు తమకు అంది వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సిద్దిపేట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రమాదేవి. బుధవారం సిద్దిపేట జిల్లా %ఎ105రూ% రీజియన్ 2 జోన్ 2 లోని వాసవి క్లబ్ వనిత,వాసవి క్లబ్,వాసవి క్లబ్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తుగా హెూలీ పండుగ వేడుకలను స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో సేవలందిస్తూ మహిళా శక్తిని చాటి చెప్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాదేవి,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ,ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ అలేఖ్య,గైనకాలజిస్ట్ డాక్టర్ సువాసిని,లెక్చరర్ రమాదేవిలను ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రమాదేవి మాట్లాడుతూ మహిళలు పూర్వకాలంలోలా వంటింటికి పరిమితం కాకుండా మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ప్రతి రంగంలో స్త్రీ ముఖ్య పాత్ర వహిస్తూ అన్ని రంగాల్లో వారి విధులను చక్కగా నిర్వహిస్తున్నారని వివరించారు. ఆపదలో ఉన్నవారికి వాసవి క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు క్లబ్ కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్,ఐపీసీలు గంప కృష్ణమూర్తి,పుల్లూరి శివకుమార్,జిల్లా వైస్ గవర్నర్ మాంకాల నవీన్ కుమార్,రీజియన్ చైర్మన్ పుల్లూరి శశాంక్,రీజియన్ సెక్రటరీ తోడుపునూరి కృష్ణవేణి,జిల్లా కోశాధికారి సోమ వనజ,శ్రీనివాస్,రవి, రాజేంద్రప్రసాద్,శివకుమార్,క్లబ్ పూర్వ అధ్యక్షురాలు మర్యాల వాణి, పుల్లూరి సుష్మ,ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాధవి,మూడు క్లబ్బుల పిఎస్టీలు పాల్గొన్నారు.

## ఇది ప్రజాపాలన కాదు అక్రమ అరెస్టుల పాలన




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మాజీ సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ హేయమైన చర్యకు నిదర్శనమని మంగోల్ మాజీ తాజా సర్పంచ్ పుల్లజీ కిరణ్ చారి అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు బుధవారం ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ,ఈసందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధి కోసం ఐదేళ్లు డబ్బులు పెట్టి పని చేసిన తమను అరెస్టు చేయడం దారు-ణమన్నారు. ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వారి వెంట కొల శీను బచ్చలి మహిపాల్ కర్రోల కనకయ్య రెడ్డమైన కనకయ్య తదితరులు ఉన్నారు.

## దంత వైద్య శిబిరంలో220 మందికి చికిత్సలు




మేజర్ న్యూస్,నంగునూర్: నంగునూరు శాంతినికేతన్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో 220 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సిద్ధిపేటకు చెందిన శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు డాక్టర్ శ్రీనివాస్ నాయక్ వైద్య బృందం దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, టూత్ పేస్టులు ఉచితంగా అందజేశారు. దంతాల సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోర లావణ్య, కరస్పాండెంట్ అంజయ్య, డాక్టర్ సాహితీ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ అధికారులపై స్థానికుల ఆగ్రహం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలో మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ప్రజలకు తాగునీటి కష్టాలను తీర్చేందుకు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు అస్తవ్యస్తంగా చేపట్టడంతో తరచూ లీకేజీలు బయటపడుతున్నాయి. బుధవారం స్థానిక బీరప్ప బస్తిలో గత నెల రోజుల క్రితం నూతనంగా వేసిన సీసీ రోడ్డు కింద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ తో రోడ్డును తవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. మున్సిపల్ నిధులతో వేసిన రోడ్డును నెల రోజుల వ్యవధిలో జెసిబి తో తవ్వడం గమర్నహం. మిషన్ భగీరథ సిబ్బంది చర్యల మూలంగానే లీకేజీలు బయటపడుతుండడంపై సర్వత్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది. ఎప్పుడెప్పుడు నీటి సరఫరా జరుగుతుందని ఆత్రుతగా ఎదురు చూసిన ప్రజలకు లీకేజీలతో కాలయాపన జరుగుతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అస్తవ్యస్తంగా నిర్మాణాలు చేపట్టిన సంబంధిత సిబ్బందిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తగువిధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ ద్వారా నీటిని విడుదల చేయండి

**- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ - కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ ద్వారా నీటిని విడుదల చేయండి**

**: గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలంతో పాటు దుబ్బాక నియోజకవర్గం,సిరిసిల్ల నియోజకవర్గం లోని పలు గ్రామాల రైతులకు వరప్రధాయని అయిన కూడవెల్లి వాగులోకి వెంటనే నీటిని విడుదల చేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కోరారు. కూడవెల్లి వాగు పరివాహక ప్రాంతం పొడవునా వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేయడం జరిగిందని అన్నారు. పంట పొట్టకొస్తున్న ఈ దశలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని కావున నీళ్లకోసం రైతులు ఆశగా ఎదిరి చూస్తున్నారని అన్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా రైతులు కోరిన వెంటనే అప్పటికప్పుడు కొడకండ్ల వద్ద కాలువ తవ్వి కూడవెల్లి వాగులోకి నీళ్లు విడుదల చేయడం జరిగిందని అన్నారు.వాగులో నీళ్లు ఇంకిపోవడంతో వాగునీటి మీద ఆధారపడి పంట వేసుకున్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని అన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు వెంటనే అనుమతి ఇచ్చి వాగులోకి నీళ్లు విడుదల చేయాలని కోరారు. వాగులోకి నీళు విడుదల చేయడం ద్వారా పరివాహక ప్రాంత రైతులకే కాకుండా అనేక గ్రామాల్లో భూగర్భ జలాలు కూడా రీఛార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. అధికారులు, మంత్రి గారు చొరవ చూపి వెంటనే నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో రైతంగం పక్షాన పోరాడతామని హెచ్చరించారు.

గజ్వేల్ మండలంతో పాటు దుబ్బాక నియోజకవర్గం,సిరిసిల్ల నియోజకవర్గం లోని పలు గ్రామాల రైతులకు వరప్రధాయని అయిన కూడవెల్లి వాగులోకి వెంటనే నీటిని విడుదల చేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కోరారు. కూడవెల్లి వాగు పరివాహక ప్రాంతం పొడవునా వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేయడం జరిగిందని అన్నారు. పంట పొట్టకొస్తున్న ఈ దశలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని కావున నీళ్లకోసం రైతులు ఆశగా ఎదిరి చూస్తున్నారని అన్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా రైతులు కోరిన వెంటనే అప్పటికప్పుడు కొడకండ్ల వద్ద కాలువ తవ్వి కూడవెల్లి వాగులోకి నీళ్లు విడుదల చేయడం జరిగిందని అన్నారు.వాగులో నీళ్లు ఇంకిపోవడంతో వాగునీటి మీద ఆధారపడి పంట వేసుకున్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని అన్నారు.

రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు వెంటనే అనుమతి ఇచ్చి వాగులోకి నీళ్లు విడుదల చేయాలని కోరారు. వాగులోకి నీళ్లు విడుదల చేయడం ద్వారా పరివాహక ప్రాంత రైతులకే కాకుండా అనేక గ్రామాల్లో భూగర్భ జలాలు కూడా రీఛార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. అధికారులు, మంత్రి గారు చొరవ చూపి వెంటనే నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో రైతంగం పక్షాన పోరాడతామని హెచ్చరించారు.

# విద్యార్థులు పదవ తరగతిలో

## ఉత్తమ ఫలితాలు సాధించాలి



రాయపోల్ మేజర్ న్యూస్: దౌల్తాబాద్, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముబారస్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు యాదవ రెడ్డి, యాదగిరి, మాజీ ఎంపీటీసీలు తిరుపతి, దేవేందర్, నాయకులు లక్ష్మణ్, వైకుంఠం, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల నాయకులు



రాయపోల్, మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించేంతవరకు గ్రూపు 1,గ్రూపు 2,గ్రూపు 3 హాస్టల్ వెల్ఫేర్ అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పేర్క పరశురాములు ఆధ్వర్యంలో సిద్దిపేటలోని దుద్దెడ కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన నిరవధిక సమ్మెలో రాయపోలు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, తాజా మాజీ సర్పంచ్ రమొల్ల స్వామి, జర్నలిస్ట్ శ్రీనివాస్ లు బుధవారం నిరవధిక దీక్షలో పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపాలిటీ అబ్బో దోసుకునోనికి దోచుకున్నంత?

**- తూప్రాన్ మున్సిపాలిటీలో బదిలీలు ఉండయా - నాలుగేళ్లుగా ఒకే దగ్గర తిష్ట**
**- ఆ అధికారికి రాజకీయ నాయకులు అండదండలు - త్వరలో మున్సిపాలిటీ ఎన్నికలు కూడా ఉన్నాయి**

తూప్రాన్ మేజర్ న్యూస్ బీ తూప్రాన్ మున్సిపాలిటీ ఏర్పడి ఐదు సంవత్సరాలకు పైగా ఏర్పడింది కదా మెదక్ జిల్లాలో తూప్రాన్, నర్సాపూర్, రామయంపేట్, కొత్తగా గత ప్రభుత్వంలో ఏర్పడ్డాయి . కానీ తూప్రాన్ మున్సిపాలిలోని బదిలీలు ఎప్పుడు జరుగుతాయి. ఒక ఉన్నంత అధికారి తూప్రాన్ మున్సిపాలిటీ లోని తాను అన్ని నేనే చూసుకుంటాను. కానీ బదిలీలు ఎందుకు తూప్రాన్ మున్సిపాలిటీలో రెవెన్యూ పోస్టు లేదు కానీ రెవెన్యూ మరియు కీలక శాఖలను నేనే చూసుకుంటున్నాను కదా అధికారి మాత్రం రోజుకు డబ్బులు జేబులో నింపుకొని పోవడమే తప్ప ఇంకేం పని లేదు. ఆ అధికారికి బదిలీ వర్తించదా.

మున్సిపల్ ఆఫీసులో అందరూ బదిలీ అవుతున్నారు.కొత్తవారు వచ్చి చేరుతున్నారు కానీ ఆ అధికారికి స్థాన చలనం లేదు. గత నాలుగు సంవత్సరాలకు పైగా ఒకే మున్సిపాలిటీలోనే పనిచేస్తున్నాడు,అందువల్ల సీనియారిటీ పెరిగిపోయి అధికారికి ఎదురు,బెదురు లేకుండా పోయింది. సెటిల్మెంట్చేసుకుంటూ తూప్రాన్ మున్సిపాలిటీలో గత నాలుగు సంవత్సరాల పైగా ఒకే అధికారి కొనసాగుతున్నారు, ఈ అధికారికి రాజకీయ నాయకుల అండదండలు మాజీ మంత్రి హరీష్ రావు పేరు చెప్పుకుంటూ ఇష్టరాజ్యంగా ఎవరి పైకి పడితే వారికి ఇష్టం వచ్చినట్లు తలబిరుసు సమాధానం చెబుతున్నాడు. అని ప్రజలు ఆరోపిస్తున్నారు సమస్యల కోసం వస్తే ఆ సమస్య నా పరిధిలో లేదు అని చెప్పుకుంటూ తప్పించుకుంటూ ఫీల్డ్ వర్కు అంటూ గుంపులు గుంపులుగా వెళ్లి మున్సిపాలిటీలోనే ఇంటి కొలతలు ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తూ ఇంటి భవన నిర్మాణాలకు మరియు ఇంటి నిర్మాణం చేసుకున్న వారికి ఇంటి టాక్స్ కోసం చెప్పుకుంటూ కొలతలు కోలుస్తూ ఇష్టరాజ్యంగా కొలతలు వేస్తూ ఇంటి యజమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పట్టణ ప్రజలు కానీ మిలినమైన గ్రామాలలో మున్సిపాలిటీలో ఇంటి పర్మిషన్ లేకుండా డబ్బులు తీసుకొని ఇంటి నెంబర్లు ఇచ్చుకుంటూ ఆ అధికారి జేబులు నింపుకుంటున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తులు వెళితే ఈ కాగితం సరిగా లేదు సరైన సమాధానం చెప్పకపోవడంతో లేదంటూ తిరిగి తిరిగి అబ్బో మున్సిపాలిటీ ఎందుకు అయిందో అంటూ గోగోలు పెడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా జిల్లా స్పెషల్ ఆఫీసర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్ ఆ అధికారిపై చర్యలు తీసుకొని ఈ అధికారిని ఒకే ప్రాంతంలో ఉండకుండా బదిలీ చేయాలని తూప్రాన్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పరామర్శ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగలిగిద్ద మండలం వల్లూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు గోపాల్ తండ్రి మరణించిన విషయం తెలుసుకొని బుధవారం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారు వెంట మండల పార్టీ అధ్యక్షులు పండరి, గోపాల్ బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లకుడారం గ్రామ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడిగా సంతోష్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలో విశ్వహిందూ పరిషత్ సమావేశం నిర్వహించి గ్రామ శాఖ అధ్యక్షుడిగా కుడిత్యాల సంతోష్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కుకునూరుపల్లి మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నందమూరి కిషోర్ శర్మ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ గ్రామ శాఖ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సాయి చార్యులు,కొత్త బాలకృష్ణ,గట్టు అనిల్,లంబ కనకయ్య,కొడిత్యాల ఆంజనేయులు,ఎల్లు వినయ్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు సదానంద గౌడ్, బోనాల రాజు,కాపర్తి స్వామి,పాలస్వామి,కొమురవెల్లి సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో హెూలీ పండుగ సంతోషంగా జరుపుకోవాలని

**: తూప్రాన్ సర్కిల్ పరిధిలో హెూలీ పండుగ శుభాకాంక్షలు**

**తూప్రాన్ సిఐ రంగాకృష్ణ**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని గురువారం హెూలీ పండుగ సంతోషంగా జరుపుకోవాలని తూప్రాన్ సిఐ రంగా కృష్ణ సూచించారు, ముందుగా హెూలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ, తూప్రాన్ సర్కిల్ పరిధిలోని శివంపేట్, వెల్దుర్తి, మనోరహబాద్, హెూలీ పండుగ ప్రశాంత వాతావరణ మధ్యలో జరుపుకోవాలని అలాగే సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరూ మద్యం సేవించకుండా జాగ్రత్త పడాలని మద్యం సేవించి వాహనాలు నడిపించి ప్రమాదాలు గురికా కాకుండా ఉ ండాలని కుటుంబ సమేతంగా అందరూ కలిసిమెలిసి ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ హెూలీ సంబరాలు జరుపుకోవాలని తూప్రాన్ సీఐ రంగాకృష్ణ పేర్కొన్నారు.

## గడ్డపోతారం, వావిలాలలో జోరుగా సాగుతున్న మట్టి మాఫియా

## కన్నెత్తి చూడని రెవెన్యూ యంత్రాంగం

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని గడ్డపోతారం మున్సిపాలిటీ వావిలాల గ్రామాల్లో మట్టి మాఫియా ముసుగులో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడ్డపోతారం మున్సిపల్ సర్వేనెంబర్ 79 లోని భైరవకుంట సీలింగ్ భూముల్లో, అదేవిధంగా వావిలాల శివారులో ఎర్ర మట్టి ని పెద్ద ఎత్తున మట్టి మాఫియా కేంద్రంగా అక్రమార్కులు అర్ధరాత్రి వేళల్లో రెచ్చిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రకృతి సంపదను మాయం చేస్తూ అక్రమార్కులు దర్జాగా డబ్బులు దండుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి మాఫియా పై రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో రోజు అర్ధరాత్రి సమయంలో హిటాచి టిప్పర్ల సాయంతో 100 ట్రిప్పుల వరకు సమీపంలోని దయారా, సుల్తాన్ పూర్ పారిశ్రామిక వాడ, గగిలాపూర్, గండి మైసమ్మ ప్రాంతాలకు మట్టిని అక్రమంగా తరలిస్తూ డబ్బులు దండుకుంటున్నారని తెలుస్తోంది. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి మట్టి మాఫియాకు కారణమైన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికంగా డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళ పోలీస్ అధికారులు ,సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిపి. అనురాధ

● సమాజంలో తల్లి పాత్ర కీలకం ● మహిళా సిబ్బందికి అభినందనలు ● శాలువాతో ఘనంగా సన్మానం ● ఉద్యోగ బాధ్యతలతో పాటు ● సంసార బాధ్యతలు మరువరాదు ● మహిళల రక్షణకు ఎల్లవేళలా అండగా ఉంటాం ● మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ● పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నారు ● ప్రతి మహిళా చదువుకోవాలి




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రతిరోజు మహిళా దినోత్సవ జరుపుకునే రోజు రావాలని సిపి అనురాధ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం రోజున పోలిస్ కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు.మహిళా పోలిస్ అధికారులకు ,సిబ్బందికి సిపి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సమానత్వం ఇంటినుండే ప్రారంభం కావాలన్నారు.అమ్మాయిల చదువు ఇంటికి వెలుగు అని అన్నారు. మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే ఆసుపత్రికి వెల్లి చూపించుకోవాలన్నారు.
మహిళా సాధికారతకు చదువు చాలా ముఖ్యం అని అన్నారు.విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలని తెలిపారు.



తల్లిదండ్రులు ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. పురుషులతో పాటు మహిళలను సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో మహిళ భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు. చదివే మహిళల సాధికారతకు ప్రధానమని అన్నారు. అమ్మాయిలు చదువుకుంటే ఆ కుటుంబానికి వెలుగునిస్తుందన్నారు.
తల్లిదండ్రులు మగ పిల్లలకు ఇచ్చే స్వేచ్ఛను ఆడపిల్లలు ఇస్తూ మంచి విద్యను అందించాలన్నారు. మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా పెంచాలని సూచించారు .బాల్యం నుంచే ఇంట్లో సమానత్వం పెంపొందించాలన్నారు.మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు క్రమశిక్షణ నేర్పవలసిన బాధ్యత తల్లిదండ్రులపై గురువులపై ఉందన్నారు.ఉద్యోగ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు.మహిళలు ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులు వెన్నంటి ప్రోత్సహించాలన్నారు. మహిళా సాధికారిక ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం ఉద్యోగ అవకాశాలు విద్య ఆరోగ్యం వంటి అంశాలలో మహిళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. మహిళా సాధికారిక కోసం సమాజం ప్రభుత్వం కలసి ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందన్నారు.మహిళలు స్త్రీలు ఏం చేయాలి ఏ స్థాయికి చేరుకోవాలి ఏం కావాలి అన్నదానిపై క్లారిటీ ఉంటే లక్ష్యాన్ని సాధించడంసులభమవుతుందన్నారు.మహిళలు కుటుంబాన్ని ఉద్యోగాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు.మహిళలు ఆడపిల్లలు జీవితంలో ఎదగాలంటే ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యమని అన్నారు. మహిళలు అనుకుంటే సాధించినది ఏదీ లేదని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలతో పాటు సంసార బాధ్యతలు కూడా ఈ రెండింటినీ సమానంగా పెనవేసుకుని ముందుకు వెళుతున్న మహిళలు అభినందనీయమని కొనియాడారు. మాహిళలు సామజిక, అర్థిక, రాజకీయ, రంగాల్లో మరియు ఇతర రంగాలలో కూడా తమదైన ముద్ర వేస్తున్నారు మాహిళలు నిర్బయంగా వుండాలన్నారు. నిస్సంకోచంగా మాట్లాడాలి, సాహసోపేతంగా, జీవించాలని సూచించారు. తాము ఎందులోనూ మగవారికన్నా తక్కువ కాదన్నా విషయాన్ని నిరుపించుకుంటున్నారని తెలిపారు.
సమాన అవకాశాలు, స్వేచ్ఛ అందించగలిగితే మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారన్నారు. అకాశంలో సగమైన మహిళ ఆత్మగౌరవం కోసం, అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలని పేర్కొన్నారు.మహిళలు వంటింటికీ పరిమితము అనేది అనాటి పద్ధతి, కానీ మహిళల్లో అపారమైన శక్తి సంపద ఉంది అశక్తిని సమాజం ముందు అవిష్కరించాల్సిన భాధ్యత మహిళల పైనే ఉంటుందన్నారు. కుటుంబంతో పాటు సమాజం సహకరించాలన్నారు.మహిళలు అన్ని రంగాల్లో మేము తక్కువ కాదు అన్న బావన మహిళల్లో నాటుకొవాలన్నారు, ప్రతి మహిళా చదువుకొవాలి అప్పుడే మహిళా సాధికారత వస్తుందన్నారు.
ఇప్పటికే మహిళలు వ్యాపారం, రాజకీయల్లో రాణిస్తున్నారన్నారు. అమ్మయిల



మహిళల రక్షణ కొసం అనేక చట్టాలు ఉన్నాయని తెలిపినారు, ఎక్కడైతే స్త్రీలు గౌరవించ బడుతారో అక్కడ సకల దేవతలు సంచరిస్తారు అ ప్రాంతం సుఖ సంతోషాలు అష్టశ్వర్యాలతో తులతూగుతుంది అని పురాణాలు చెబుతున్నాయన్నారు.నేడు వివిధ రంగాల్లో రాణించి. పురుషుల ధీటుగా నిలుస్తున్నారని అన్నారు.విద్య, ఉద్యోగ, రాజకీయ, వ్యాపారం ఇలా వివిధ రంగాల్లో రాణిస్తు తమదైన ముద్ర వేసుకుంటూన్నారని తెలిపారు.సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో కమీషనర్ మహిళల, పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేకంగా షీటిమ్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రతి మహిళకు రక్షణ కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలపై ఎలాంటి అఘాయిత్యం గాని మరియు ఏదైనా సమస్యతో




బాధపడుతుంటే నేరుగా పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించి పోలీసుల సహకారం పొందాలని సూచించారు. మహిళల రక్షణకు డిపార్ట్మెంట్ ఎల్లవేళలా అండగా ఉంటుందని కమిషనర్ తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ గురించి షీటీమ్ పోలీస్ కళాబృందం భరోసా సెంటర్ స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ మహిళా పోలీస్ స్టేషన్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందన్నారు. 24 గంటల్లో కనీసం 24 నిమిషాలు మనం ఏమి చేస్తున్నామని, మనకోసం మన కుటుంబం కోసం కేటాయించుకోవాలని సూచించారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు సంసార బాధ్యతలు మరువద్దని తెలిపారు. నేటి సమాజంలో మహిళల పట్ల గౌరవం భక్తి భావన పెనవేసుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా ఎన్నో బాధ్యతలను మోస్తూ సమాజానికి కుటుంబానికి మార్గదర్శకంగా మహిళలు నిలుస్తున్నారని తెలిపారు.ఆడిన ఆటలలో గెలుపొందిన మహిళా సిబ్బందిని అభినందించి శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల పాటల ద్వారా నాటకం ద్వారా మహిళల ఔన్నత్యాన్ని గురించి మరియు సమాజంలో తల్లి యొక్క పాత్ర గురించి కళ్ళకు కట్టినట్లు చూపించి అందరిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, ఏఓ యాదమ్మ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, మహిళా ఏఎస్ఐలు, రుక్కమ్మ, సువర్ణ, హెడ్ కానిస్టేబుళ్లు స్వాతి, భాగ్య, కానిస్టేబుళ్లు, మహిళా సిబ్బంది, సిపిఓ కార్యాలయ సిబ్బంది, భరోసా సెంటర్, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో డాక్టర్ చేతిలో ప్రాణాలు రక్షింపబడ్డాయి



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలో ని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఝాన్సీ లింగాపూర్ వాసి అయిన డి ప్రభాకర్ రెడ్డి వయస్సు 43 సంవత్సరాలు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు.వ్యక్తి తీవ్రంగా గాయపడగా సమయస్ఫూర్తితో ఘటన స్థలానికి చేరుకున్న డాక్టర్ కమల్ మరియు వారి బృందం ప్రమాదం జరిగిన సమయంలో సమీపంలో ఉన్న వారి సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటలల్ కు గాయపడిన వ్యక్తికి తక్షణం వైద్య సహాయం అందించి ప్రథమ చికిత్స చేసి, గుండె మరియు ఊపిరితిత్తులకు అవసరమయ్యే కృత్రిమ శ్వాసను ఈటీ ట్యూబ్ అనే పరికరం ద్వారా కృత్రిమ శ్వాసను అందించి ఎమర్జెన్సీ వైద్యం కొరకై పేషంట్ యొక్క కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు హైదరాబాద్ తరలించడం జరిగిందన్నారు.
ఈ సంఘటనపై డాక్టర్ కమల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించవలసిందిగా కోరడం జరిగింది. ప్రతి ఒక్కరూ వాహనాదారులు హెల్మెట్ ధరించడం వలన ఇలాంటి సంఘటనలను కొంత వరకైనా నివారించవచ్చు అని వారి యొక్క అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది.

# భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## :జిల్లా కలెక్టర్.మను చౌదరి





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికీ కేటాయించిన భూముల భూసేకరణ ప్రక్రియ గూర్చి జిల్లా టీజీఐఐసీ, రెవెన్యూ, సర్వే అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి బుధవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఆయా మండలాల్లో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికీ కేటాయించిన భూముల భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చెయ్యాలని సూచించారు. మండలాల వారీగా తహసీల్దార్, సర్వే అధికారులు కేటాయించిన ప్రభుత్వ, పట్టా, అసైన్డ్ భూములు ఎన్నో వెరిపై చెయ్యాలని అలాగే భూసేకరణ కి సంబంధించి ఎస్టిమేట్ జెనరేట్ చేసి టిజీఐఐసి అధికారులకు పత్రాలు అందించాలని తెలిపారు. భూసేకరణ పూర్తి కాగానే భూమి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకోవాలని టీజీఐఐసీ అధికారులకి తెలిపారు. కొన్ని భూముల వివరాలు పాత విధానం లో ఉన్నందున కొత్త భూసేకరణ వివరాల ప్రకారం పత్రలు తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను డ్రోన్ ద్వారా కొలతల తీసుకుంటే సులభంగా వేగంగా అవుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రాసెస్ ఆర్డీవోలు ఎల్లప్పుడూ పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు. టీజీఐఐసీ, రెవెన్యూ, సర్వే అధికారుల సమన్వయము తో భూసేకరణ వేగంగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్డీఓలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ, డీజీఎం ఉమా మహేశ్వర్, డిఈ జ్యోతి, ఓ సర్వే ల్యాండ్ ఎడి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట పోలీసు స్టేషన్ ను సందర్శించిన

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

**- పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణను, స్టేషన్ రికార్డుల పరిశీలన - సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదల నివారణకు, ప్రజలలో అవగాన కార్యక్రమాలు నిర్వహించాలి - పోలీసు స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలి**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి జిల్లా ఎస్పీగా భాద్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం నాడు జోగిపేట పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను, తనిఖీ చేస్తూ, మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగళం అని, అందుకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను



పాటించాలని అన్నారు. స్టేషన్ రికార్డ్లను పరిశీలిస్తూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా ఉండాలని సూచించారు. యు.ఐ కేసులు పరిమిత లిమిట్ లో ఉండేలా చూడాలన్నారు. తరుచూ వాహనాల తనిఖీ, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను, వాహనాలను అదుపులోకి తీసుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ, కేడి, సస్పెక్ట్ లను తరుచూ



చెక్ చేస్తూ, ఆన్లైన్ రికార్డులలో అప్డేట్ చేయాలన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల గురించి జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యస్.హెచ్.ఒ కు పలు సూచనలు చేశారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్దతతో ఉండాలని, కేటాయించిన విధులను పూర్తి బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. పోలీసు శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం అని, రోజు వ్యాయామం చేస్తూ ఫిట్నెస్ కాపాడుకోవాలని అన్నారు. డ్యూటి పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారుల ద్వారా నాదృష్టికి తీసుకురాలవని, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం అని అన్నారు. ఈ విజిటింగ్ నందు ఎసపిఒ, ఎస్బీ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, జోగిపేట యస్.హెచ్.ఒ పాండు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రిజిస్ట్రేషన్, ధరణి ప్రక్రియ సక్రమంగా జరిగేలా చర్యలు

## - కలెక్టర్ రాహుల్ రాజ్

కౌడిపల్లి మేజర్ న్యూస్: రిజిస్ట్రేషన్, ధరణి ప్రక్రియ సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.కౌడిపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం సందర్శించారు. కార్యాలయాన్ని మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో






మాట్లాడారు. భద్రపరిచిన రికార్డులు, వీడియో కాన్ఫరెన్స్, రిజిస్ట్రేషన్ గదులను పరిశీలించారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని , ధరణి పనితీరును



పరిశీలించారు. సర్వర్ ఎలా పనిచేస్తుందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



ధరణి పెండెన్సీ త్వరితగతిన పూర్తి చేయాలని కార్యాలయం ఆవరణలో మంచి వాతావరణం కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ రిజిస్ట్రేషన్లు, ఇతర అవసరాల కోసం వచ్చే ప్రజలు కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ గదిలో సీసీ కెమెరా పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. సాంకేతిక సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే జిల్లా కార్యాలయ సిబ్బందితో మాట్లాడి సరి చేసుకోవాలని చెప్పారు.

# వృద్ధుడు మిస్సింగ్

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలో వృద్ధుడు అదృష్టమైన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.మాదారం గ్రామానికి చెందిన దూదేకుల దావూద్ (69) ఈనెల 9న గ్రామంలోని తన కొడుకు దగ్గర నుండి కొడకంచి గ్రామానికి వెళ్ళే మార్గంలో వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.కాగా వృద్ధుడికి మతిస్తిమితం. వృద్ధుడి కుమారుడు దూదేకుల షాబుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపారు.



# మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా సంతోష్ గౌడ్

## పని చేసే వారికే ప్రాధాన్యత వారినే పార్టీ గుర్తిస్తది



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వికారాబాద్ ప్రాంతానికి చెందిన నాయకుడు సంతోష్ గౌడ్ ను మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సంతోష్ గౌడ్ మాట్లాడుతూ.. తమకు అప్పజెప్పిన బాధ్యతలకు అనుగుణంగా పనిచేసేందుకు సంసిద్ధం అయ్యామన్నారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అందరిని కలుపుకొని పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు. పని చేసే వారికే ప్రధ్యాన్యత ఉంటుందని, వారినే పార్టీ గుర్తిస్తుందని తెలిపారు.

# గ్రామస్తుల ఆగ్రహంతో మట్టి తవ్వకాలకు అడ్డుకట్టు



కంది మేజర్ న్యూస్: జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం అధికారుల అనుమతితో జరుగుతున్న మట్టి తవ్వకాలను గ్రామస్తులు అడ్డుకున్నారు. కంది మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఉన్న మంగమ్మ కుంటలో బుధవారం మట్టి తవ్వకాలు జరుగుతుండగా, ఇది తమ గ్రామానికి నష్టం కలిగిస్తుందని భావించిన స్థానికులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు.గ్రామస్తుల ఆగ్రహంతో తవ్వక పనులను నిలిపివేయాలని వాహనదారులను హెచ్చరించారు. మట్టి తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, భవిష్యత్తులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉత్పన్నం కావొచ్చని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్థుల నిరసన నేపథ్యంలో వాహనదారులు తమ ట్రాక్టర్లు, లారీలను వెనక్కి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల స్పందన కోసం గ్రామస్తులు పట్టణ అభివృద్ధి శాఖకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

# కాలనీలో దోమల నివారణకు చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో కమిషనర్ పి.మధు సుధన్ రెడ్డి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ దోమల నివారణ చర్యలో భాగంగా ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటి చుట్టుపక్కల బహిరంగ ప్రదేశాలు ఖాళీ ప్రదేశాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా స్థానికులు సహకరించాలని సూచించారు. దోమల నివారణకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.